

ఫాదర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న మాస్టర్ సాయినాథ్, విద్యార్థులు

## తల్లిదండ్రులను గౌరవించాలి

షాద్‌నగర్‌టౌన్, మే15: ప్రతి ఒక్కరి జీవితంలో నిజమైన హీరో నాన్న అని యాదవ బుడోకాన్ కరాటే క్లబ్ మాస్టర్ సాయినాథ్ అన్నారు. ఫాదర్స్ డేను పురస్కరించుకుని పట్టణంలోని ఓ థియేటర్ ఆవరణలో ఆదివారం తన తండ్రి యాదవ బుడోకాన్ కరాటేక్లబ్ ఫౌండర్, మాస్టర్ మల్లేశ్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా కరాటేక్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ఉత్తేజ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసీసేన జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



కేశంపేట: శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న బీసీసేన కేశంపేట మండల నేతలు

నందిగామ, జూన్15: బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నందిగామ గ్రామానికి చెందిన కేషమోని శ్రీనివాస్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ కు నియామక పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీసీ సేన నాయకులు సుధాకర్, చంద్రశేఖర్, వరలక్ష్మి, శారద, వెంకటేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

**కేశంపేట:** బీసీసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్‌ను ఆదివారం కేశంపేట బీసీసేన నేతలు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో యాదగిరియాదవ్, అశోక్‌యాదవ్, ప్రకాశ్‌యాదవ్, చందు, శ్రీకాంత్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## లేగదూడపై వీధి కుక్కల దాడి

నందిగామ, జూన్ 15 : నందిగామ మండలంలోని వెంకమ్మగూడ గ్రామంలో గ్రామానికి చెందిన రైతు వెంకటయ్యకు చెందిన పశువుల పాకలో లేగదూడను రాత్రి కట్టేసి ఇంటికి వెళ్లాడు. ఉదయం వచ్చి చూడగా లేగదూడపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వారం రోజుల క్రితం రంగపూర్ గ్రామంలో నాటు కోళ్లపై వీధి కుక్కలు దాడి చేసి 250 పైగా కోళ్లను చంపేశాయి. అధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను అరికట్టాలని కోరుతున్నారు.

## ఇంటి నిర్మాణానికి చేయూత

కడ్తాల్, జూన్ 15: తలకొండపల్లి మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామానికి చెందిన పబ్బ శేఖర్ ఇంటి నిర్మాణానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ చేయూతనందించారు. ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరుపున శేఖర్ ఇంటి నిర్మాణానికి సిమెంట్, సీకులు అందజేశారు. నియోజకవర్గంలోని పేదలకు అండగా ఉంటానని వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సంపత్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ ఏర్పాటు




మాడ్గుల, జూన్15: మండల పరిధిలోని నాగిళ్లలో ఎస్సీ కాలనీలో మంచి నీటి పైప్‌లైన్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు రాజుగౌడ్ స్పందించి కాలనీవాసుల కోరిక మేరకు తన సొంత ఖర్చులతో తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నరసింహ, చంద్రయ్య, మల్లయ్య, యాదయ్య, యాదగిరి, రమేశ్, లింగం, సోమయ్య, రవి, కృష్ణ, కుమార్, శ్రీశైలం, వీరయ్య, శ్రీకాంత్, రాములు, కృష్ణయ్య, రమేశ్ పాల్గొన్నారు.

## సిమెంట్ బస్తాల అందజేత

కేశంపేట, జూన్ 15 : మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన జంగయ్య ఇంటి నిర్మాణంకోసం యువ నాయకుడు పాలాది శ్రీనివాస్ సిమెంట్ బస్తాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద ఇంటి నిర్మాణంకోసం సిమెంట్ అందజేయడంపట్ల బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహ, శ్రీను, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నిరాహార దీక్ష



చేవెళ్ల రూరల్, జూన్ 15 : శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్, వెలిమెల తండా పరిధిలోని లంబాడ గిరిజన ప్రజలు తమ 80 ఎకరాల బిదాఖల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్నది. ఆదివారానికి 156వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూములపై మాకు తిరిగి హక్కులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ దీక్షలో లక్ష్మణ్ నాయక్, శంకర్‌నాయక్, గోపి, సోనిబాయి, కవిత, తులసి, శంకరమ్మ, మాణెమ్మ, రవి, బాబు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సకు ఆర్థికసాయం

ఆమనగల్లు, జూన్ 15: తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన అరీఫ్ కుమార్తె సమ్రీన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆమనగల్లు మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకుడు పాపిశెట్టి రాము మానవత దృక్పథంతో ఆదివారం రూ.10వేలను అరీఫ్‌కు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు జావీద్, బాబా, శివాజీ ఉన్నారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగయ్య

మొయినాబాద్, జూన్ 15: నిరుపేదల ఇండ్ల స్థలాల కేటాయింపు కోసం భూ పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య అన్నారు. సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొయినాబాద్ మండల సీపీఐ మహాసభలు మండల పరిధిలోని సజ్జన్‌పల్లి గ్రామంలో ఆ పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జంగయ్య మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాలు ప్రభుత్వం కేటాయించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మొయినాబాద్ మండల కార్యవర్గాన్ని 15 మంది కౌన్సిల్ సభ్యులతో కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా జలీల్ ప్రకటించారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పర్వతాలు, రామస్వామి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ఇన్సఫ్ జిల్లా అధ్యక్షుడు మక్బూల్, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల మీనాక్షి, నాయకులు సుధాకర్‌గౌడ్, సుభాన్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షుడు అంజయ్య, జలీల్, జహంగిర్, మోహన్‌రెడ్డి, వెంకటయ్య, సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, జూన్ 15: మండల కేంద్రానికి చెందిన కడారి శివరాజ, నార్లకంటి మల్లేశ్ వివిధ కారణాలతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ వేర్వేరుగా ఆదివారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో కష్టాల్లో ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామన్నారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మహేశ్, నాయకులు లాయక్‌అలీ, నర్సింహా, బీచ్యానాయక్, హెచ్‌ఆర్.మహేశ్, యాదయ్య, రాజేశ్, వెంకటేశ్, జంగయ్య, శ్రీకాంత్, ప్రవీణ్, కుమార్, కృష్ణ, వెంకటేశ్, పర్వతాలు, జంగయ్య, రాములు ఉన్నారు.

# నేడు రైతు వేదికల్లో సమావేశాలు

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సూచనలు

చేవెళ్ల టౌన్, జూన్ 15: నేడు చేవెళ్లలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ తిలకించేందుకు ఏర్పాట్లు చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్‌లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం 3.00 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతారని, వానకాలం 2025 సీజను రైతు భరోసాతో పాటు వివిధ స్కీమ్‌లు ప్రారంభించనున్నారని తెలిపారు. అందుకు చేవెళ్ల మండలంలోని చేవెళ్ల, ఖానాపూర్, ఆలూరు రైతు వేదికల్లో ఈ ప్రోగ్రాంను తిలకించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

**కేశంపేట:** మండల పరిధిలోని లేమామిడి, అల్వాల, కొత్తపేట గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతులతో ముఖాముఖి సమావేశాన్ని సోమవారం మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించడం జరుగుతుందని కేశంపేట మండల వ్యవసాయశాఖ అధికారిణి శిరీష ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసాకు సంబంధించిన నిధులను విడుదల చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగానే రైతులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖాముఖి ఉంటుందని, మండలంలోని ఆయా గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**షాద్‌నగర్ :** వానకాలం రైతుభరోసా నిధుల జమపై సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతారని వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి ఏడీ నిశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ కాన్ఫరెన్స్ ఉంటుందని చెప్పారు.



### రెజ్లింగ్ పోటీలలో సత్తా చాటిన రెజ్లర్లు

*తెలంగాణ అమేచర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ యూ-15 బాయ్స్ ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్ స్టైల్, ఉమెన్ రెజ్లింగ్ చాంపియన్షిప్ పోటీలలో రంగారెడ్డి జిల్లా మల్ల యోధులు సత్తా చాటారు. ఆదివారం నార్సింగిలో జరిగిన పోటీలలో రంగారెడ్డి జిల్లా కు చెందిన రెజ్లర్లు 3 బంగారు పతకాలు, 6 వెండి పతకాలు, 6 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ట్రెజర్, టీమ్ కోచ్ కొల్లూరు రాజ్ కుమార్ పహిల్వాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండు పైల్వాన్, సీనియర్ రెజ్లర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.*

*– మణికొండ*

### వ్యక్తి ఆత్మహత్య

బండ్లగూడ: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవానీనగర్‌లో నివాసముండే కుమారస్వామి రెడ్డి శనివారం సాయంత్రం ఇంట్లో గొడవపడి గదిలోకి వెళ్లి తలుపు వేసుకొని ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

# సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీరామ్‌నాయక్

యాచారం, జూన్15: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీరామ్‌నాయక్ విమర్శించారు. మండలంలోని తమ్మలోనిగూడా గేటు వద్ద నిర్వహించిన సీపీఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీరామ్‌నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. పేదల సంక్షేమాన్ని పక్కకు పెట్టి ప్రతిపక్షాలను విమర్శించడమే రేవంత్ పనిగా పెట్టుకున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులందరికీ రుణ మాఫీ, రైతు భరోసా పథకాలను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమంపై దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నరసింహ, నాయకులు జంగయ్య, బ్రహ్మయ్య, భూషణ్, చందూనాయక్, విప్లవకుమార్ పాల్గొన్నారు.

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

చేవెళ్లటౌన్, జూన్ 15: కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తులు చేసుకోవాలని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకం 2025 జూన్ 5 వరకు కొత్త పట్టా దారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ పథకానికి ఈనెల 20వ వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. కొత్త పాస్ బుక్ లు పొందిన రైతులు నుండి వ్యవసాయ అధికారులు చేవెళ్ల రైతు వేదిక వద్ద దరఖాస్తులు స్వీకరిస్తున్నారని చెప్పారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, దరఖాస్తు ఫారంతో చేవెళ్ల రైతు వేదిక వద్ద ఇవ్వాలని పేర్కొన్నారు.

**యాచారం :** ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులు ఈనెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని సహకార సంఘం డైరెక్టర్ స్వరూప ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**కడ్తాల్ :** ప్రభుత్వం అందజేయనున్న రైతు భరోసా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**నందిగామ :** రైతు భరోసా కోసం రైతు వేదికలోని వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తులను అందించాలని మండల వ్యవసాయ అధికారి రామశివరవు ఒక ప్రకటనలో తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

యాచారం, జూన్15: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేకుంటే వాటిని ఉల్లంఘించిన వారిపై జరిమానాతో పాటు చట్ట పరమైన చర్యలు తప్పదని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పిఎస్ సిఐ కృష్ణంరాజు అన్నారు. మండలంలోని కురుమిద్ద అవుట్ పోస్ట్ వద్ద ఆదివారం పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవింగ్ చేస్తున్న వారు సీటు బెల్టు ధరించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ , మద్యం సేవించి వాహనాలు నడప రాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహనాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు, వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేల వాహనాలకు అదనపు సైలెన్స్ ర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ తేజం రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బీసీలు ఐక్యంగా పోరాడాలి



జెండాను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

మంచాల, జూన్ 15: మంచా మండలం కేంద్రంలో ఆదివారం బీసీ సాధన సమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారోజ్ రాజు చారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా బీసీల చైతన్య ఐక్యత కోసం ఆవిష్కరించిన జెండా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో 130బీసీ కులాలకు చెందిన బీసీ నాయకులు సంవత్సరం పాటు గ్రామాల్లో బీసీ ఐక్యత కోసం సమావేశాలు నిర్వహిస్తూ బీసీ కులాలను ఏకతాటిపై తీసుకరావాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ రాజకీయాలకతీతంగా బీసీ ఐకమత్య ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్యవర్గం ప్రమాణ స్వీకారం

కడ్తాల్, జూన్ 15: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ పీఆర్వో పాష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లుకు ఇటీవల ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శిగా శ్రీనుగుప్తా, కోశాధికారిగా శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బాలకృష్ణ, వెంకట్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా వెంకటయ్య, టేమర్‌గా వెంకటేశ్, టెల్ ట్విస్టర్‌గా మోహన్‌రెడ్డి, లియో చైర్మన్‌గా అంజయ్య, డైరెక్టర్లుగా సునంద, చంద్రశేఖర్, వెంకటేశ్, రామచంద్రారెడ్డి, కరుణాకార్‌రెడ్డి, రమేశ్, మనోహర్, ఓంకారం, రాంరెడ్డిని ఎన్నుకున్నట్లు పాషా తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు కోటేశ్వర్‌రావు, చెన్నకిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రమేశ్‌బాబు, జనార్ధన్‌రెడ్డి, లింగయ్య హాజరువుతున్నట్లు ఆయన వివరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మాడ్గుల, జూన్15: మండల పరిధిలోని దిల్‌వార్‌ఖాన్‌పల్లి గ్రామానికి చెందిన బావాజీ జంగమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఇర్విన్ గ్రామానికి చెందిన గదేమోని ధళపతిగౌడ్ కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట యాదయ్య, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, గోవర్ధన్, యాదయ్య, వెంకటయ్య, శివ, శ్రీకాంత్‌రెడ్డి, లింగయ్య, రవీందర్, భాస్కర్, శివ, రంగయ్య, నరేశ్, రాములు ఉన్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన చేయాలి

పెద్ద అంబర్‌పేట, జూన్ 15: దేశంలో ఎవరి జనాభా ఎంతో తక్షణమే కులగణన చేసి తేల్చాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు శాఖ మహాసభ ఆదివారం మాజీ కౌన్సిలర్ హరి సింగ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు 42 శాతం వాటా ఇవ్వాలని రాష్ట్ర కమిటీ చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరు రెవిన్యూ పరిధి రావినారాయణరెడ్డి భూపోరాట కేంద్రం లో ఫేస్ 3 లో ఇల్లు లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెల స్థలంలో సొంత ఇంటిని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శేఖర్, గణేష్, గోపి , సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



షాద్‌నగర్‌టౌన్, జూన్15 : పట్టణంలోని ప్రగతి విద్యాలయం పాఠశాలలో 2004-05 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రాధాకృష్ణ, నరేందర్, శశికాంత్, రఫత్‌సుల్తానా, అనురాధ, ఇందిరా, బాల్‌రాజ్, అజయ్‌కుమార్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్, మల్లికార్జున్, సిద్ధిబాబు, అంబర్‌నాథ్, శిరీష, జోష్న, దీప, విజయదుర్గ, అశ్విని పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేశంపేట, జూన్ 15 : కేశంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 – 2006లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని బీఎస్‌వై గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పూర్వ గురువులు సునీత, అమావతి, ఆరీపుద్దీన్, దివాకర్‌యాదవ్, ప్రభాకర్, నీలవర్ధన్, అర్జునప్పను శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రేమ్‌కుమార్‌గౌడ్, దశరథం, లింగం, కృష్ణ, రమేశ్, రాజేందర్, పుష్పలత, కృష్ణవేణి, జ్యోతి, కవిత, షుష్మ, మల్లేశ్‌యాదవ్, గణేశ్, మహేశ్ పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రతకు ఆయుష్మాన్ కార్డులు

ఆర్కేపురం, జూన్ 15: దేశంలోని ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండటం కోసం అవసరమైన పరిస్థితుల్లో విశేషమైన వైద్య సేవలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డు ఎంతో ఉపయోగపడుతుందని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఎ.వి.ఆర్ మూర్తి అన్నారు. ఆదివారం శ్రీవేంకటేశ్వర కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీహాల్లో బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతిఒక్క బ్రాహ్మణుడు డౌన్‌లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ధనం రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, కోశాధికారి సాయికిరణ్, బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఎంవీ.సోమేశ్వరులు, వైస్ ప్రెసిడెంట్ పోపూరి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు టి.సునీత, కార్యవర్గ సభ్యులు వి.మోహనా చార్య, వి. సరళ, ఎ.విజయభాస్కర్, ఏక శిరీష, పి అనిత, ఎస్.ఎస్.ఎన్.శర్మ, వేమూరి ఆనంద్, డి మురళి, ఎస్ సురేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్‌కు అప్పగించవద్దు

మణికొండ, జూన్ 15 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కొత్త సమస్యలను సృష్టిస్తుందని మండిపడ్డారు. ఆదివారం గండిపేట మండల పరిధిలోని నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని ఆదివారం బీఓసీ మండల కార్యదర్శి బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మల్లేశ్ హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ ఏఐటీయూసీ అనేక పోరాటాలతో భవన నిర్మాణ కార్మికుల కోసం 1996లో తీసుకొచ్చిన సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్‌కు అప్పగిస్తే కార్మికులకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. ఇందుకు నిరసనగా ఈ నెల 17న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాకు కార్మికులు హాజరుకావాలన్నారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ నాయకులు శంకరయ్య ఏఐటీయూసీ మండల కార్యదర్శి స్వామి, శ్రీకాంత్, శ్రీనివాస్, నరేష్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



## కేసుల పరిష్కారంలో రాజీమార్గమే రాజమార్గం

సైదాబాద్, జూన్ 15: మధ్యవర్తిత్వం ద్వారానే అనేక సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని హైకోర్టు న్యాయమూర్తి నదికొండ నర్సింగరావు అన్నారు. ఆదివారం రాత్రి అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని లూయిస్ బ్రెయిలీ వర్క్ ఆవరణలో ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ దడిసే బుల్డ్ (ఫెడ్) సంస్థ ఆధ్వర్యంలో యూనివర్సల్ మెడియేషన్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో శాంతి సామరస్యం పెంచాలని, న్యాయ సేవలను విస్తృత పరుస్తున్నామన్నారు. కేసుల మధ్య రాజీమార్గమే రాజమార్గమని, అందుకోసం చిన్న చిన్న తగాదాలను స్థానికంగా ఉన్న కమ్యూనిటీ సెంటర్లలో పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఎవరైతే ఒక న్యాయవాదిని పెట్టుకోలేము, ఖర్చులు భరించలేము అనుకునే వారికి ఉచితంగా తెలంగాణ రాష్ట్ర న్యాయసేవ సాధికారత సంస్థ న్యాయ సేవలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో పెండ్లి ఎన్విరాన్మెంట్ డిజేబుల్ సంస్థ కన్వీనర్ గంగారం, సెక్రటరీ నాగభూషణం, అబ్దుల్ లతీఫ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి



మాట్లాడుతున్న జంగారెడ్డి

కందుకూరు, జూన్ 15: ప్రభుత్వ పథకాలు ప్రతిఒక్కరికీ అందేవిధంగా కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి తెలిపారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడంతో మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్ గ్రామస్తులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. మాజీ సర్పంచ్ దేరంగుల నరసింహ ఆధ్వర్యంలో ఆయనకు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సమస్యలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగ రెడ్డి, అందుగుల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు మదన్ పాల్ రెడ్డి, కాకి నరసింహ, సత్యనారాయణ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, శ్రవణ్‌కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ, శ్రీశైలం పాల్గొన్నారు.